కేయూలో రేపటి నుంచి జాతీయ సదస్సు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 26 : కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కాలేజీ, ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ సంయుక్తంగా 27, 28 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆచార్య రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభ సమావేశం ప్రిన్సిపాల్, డీన్, ఆచార్య అమరావేణి అధ్యక్షతన నిర్వహిస్తున్నామని, ముఖ్యఅతిథిగా వీసీ రమేశ్ వ్యవహరిస్తారని, విశిష్ట అతిథిగా ఎస్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ వివేక్ చంద్ర జైస్వాల్ హాజరవుతారని చెప్పారు.

క్రీడలతో మానసికోల్లాసం : మంత్రి పొన్నం

విజేతలకు ట్రోఫీ అందిస్తున్న మంత్రి

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 26 : క్రీడలు శారీరక ధారుఢ్యంతో పాటు మానసికోల్లాసానికి దోహద పడుతాయని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మండలంలోని సూరారంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల ఫైనల్ మ్యాచ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విజేత రేగొండ జట్టుకు ట్రోఫి అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగత్‌సింగ్, నాయకులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య పరీక్షలు

కాశీబుగ్గ, ఫిబ్రవరి 26 : నగరంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ దవాఖాన ఆధ్వర్యంలో నగరంలోని పలు చోట్ల మంగళవారం ఉచితంగా డయాబెటిక్ (మధుమేహ) క్యాంపులు నిర్వహించనున్నట్లు చైర్మన్ డాక్టర్ దొడ్డ రమేశ్‌కుమార్ తెలిపారు. సోమవారం దవాఖాన ఆవరణలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. నగరంలోని ముఖ్య కూడళ్లలో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు వైద్య సేవలు అందిస్తామని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ డాక్టర్ కాసర్ల తిరుపతిరెడ్డి, ఎండీ డాక్టర్ అజిత్ మహ్మద్, డాక్టర్లు లక్ష్మీదీపక్, శ్రీనివాస్, మేఘన, శ్రావ్యరెడ్డి, హరీశ్, పోలా నటరాజ్, డైరెక్టర్ నవీన్ పాల్గొన్నారు.

నేడు పీఎఫ్ ఖాతాదారులతో సమావేశం

న్యూశాయంపేట, ఫిబ్రవరి 26 : ఈపీఎఫ్ ఖాతాదారులు, యజమానులు, పింఛన్‌దారుల ఫిర్యాదులపై మంగళవారం బాలసముద్రంలోని ఎస్సార్ ప్రైమ్ స్కూల్, సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు పీఎఫ్ రీజినల్ కమిషనర్ ప్రణీత్ జోషి ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారులు, పీఎఫ్ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

రేపటి నుంచి ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు

హనుమకొండ సిటీ, ఫిబ్రవరి 26 : బుధవారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంతో అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 53 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, ప్రథమ సంవత్సరంలో జనరల్ 18,552, ఒకేషనల్ 976, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 18,361 ఒకేషనల్ 948 కలిపి మొత్తం 38,837 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి గోపాల్ తెలిపారు. 53 మంది సీఎస్‌లు, డీవోలు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్స్, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్స్, 976 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు పేర్కొన్నారు.

రేపటి సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించాలి

హనుమకొండ సిటీ, ఫిబ్రవరి 26 : సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లాలోని అన్ని పాఠశాలలో సైన్స్‌పై విద్యార్థులకు ఆసక్తి పెంపొందించేలా పోటీ కార్యక్రమాలు నిర్వహించాలని డీఈవో అబ్దుల్ హై సూచించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రోత్సాహకాలు అందజేయాలని కోరారు.

హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించుకోవాలి

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 26: ఆపదలో ఉన్నవారు హెల్ప్‌లైన్ నెంబర్లను వినియోగించుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ డీహెచ్‌డబ్ల్యూ ఎస్ఎఫ్ఎల్ సుజాత కోరారు. వరంగల్ ఎల్‌బీ నగర్‌లోని ప్రభుత్వ చార్‌బౌళి పాఠశాలలో 'బేటీ బచావో - బేటీ పడావో' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు సమస్య వస్తే 1098, 181 నంబర్లకు సమాచారం అందించాలన్నారు. హెచ్ఎం ఎర్రబెల్లి నర్సింగరావు, టీచర్లు కవిత, నీరజ, సుకన్య, స్వప్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for Degree and Junior College Admissions (20 years Experience) Cont: **8121554649, 9391660036.** NTW-323172

★Urgent Requirement for ICIC, HDFC, AXIS, INDUSIND Bank's Loans. Need Exp. & Fresher Female Tele-Callers, Sal+Inc. etc., Job Location: HNK, Cont: **+91 8712312528.** NTW-5693

★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319443

B.SC NURSING ADMISSIONS

★B.Sc, Nursing (Boys & Girls) Admissions are Available 2023-2024, at MEDHA INSTITUTE of Nursing & Diagnostic Sciences, Near Relief Hospital, Paidipally, Warangal. NO EAMCET, NO NEET Only 10+2. Contact (or) Whatsapp: **8801456289 & 7675882992.** NTW-0353

PLOT FOR SALE

★2 ఎకరాల 23 గుంటల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. రామప్ప గుడికి 1.5 kms సమీపంలో, వెంకటాపూర్, ములుగు (D), వరంగల్. సంప్ర: 8686589800. NTW-323173

★**హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ,** బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

CHANGE OF NAME

★I, **THOTA NEELIMA, W/o. RAVI THOTA,** R/o. Flat No. 301, Jaganmatha White House Apartments, Pochamma Maidan, Warangal-506002, Changed my name as **GANDHAM NEELIMA, W/o. RAVI THOTA.** Hence forth I shall be called as **GANDHAM NEELIMA, W/o. RAVI THOTA** for all the Purpose. NTW-00

CHANGE OF NAME

★I, **MUMTAZ BEGUM, R/o. 7-5-1,** Machili Bazar, Hanamkonda, Warangal, TS. I have Changed My Husband Name from ZAHOOR AHMED KHAN to Late. SK ZAHOOR AHMED. NT-311959

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565

వరంగల్ రైల్వేస్టేషన్ అభివృద్ధి అభినందనీయం

మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్


కార్యక్రమంలో బండా ప్రకాశ్, ఎంపీ దయాకర్, ఎమ్మెల్సీ సారయ్య, మేయర్ సుధారాణి

ఖిలా వరంగల్, ఫిబ్రవరి 26 : వరంగల్ రైల్వేస్టేషన్‌ను అమృత్ భారత్ స్కీంలో చేర్చి అభివృద్ధి చేయడం అభినందనీయమని మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ అన్నారు. రైల్వేస్టేషన్‌లో రూ.25.41 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులను సోమవారం ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండా ప్రకాశ్ హాజరై మాట్లాడారు. తాను రాజ్యసభ సభ్యుడిగా కొనసాగిన క్రమంలోనే వరంగల్ రైల్వేస్టేషన్ అభివృద్ధి గురించి పలుమార్లు కేంద్రం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. సికింద్రాబాద్ తర్వాత అతి పెద్ద నగరమైన వరంగల్ వ్యాపార, వాణిజ్య కూడలిగా అభివృద్ధి చెందిందన్నారు. దక్షిణ మధ్య రైల్వేలో వరంగల్ నుంచే ఆదాయం ఎక్కువగా వస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం రాజకీయాలకతీతంగా ముందడుగు వేయాలన్నారు. ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ బీజేపీ మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ బండి సంజయ్ కంటే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి తానే అత్యధిక నిధులు తీసుకొచ్చినట్లు చెప్పారు. ఎంపీగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం వల్లనే అభివృద్ధికి పునాదులు పడ్డాయన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ బండారు దత్తాత్రేయ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే వరంగల్ రైల్వేస్టేషన్ స్థితిగతులపై వివరించామన్నారు. అప్పటి నుంచే వరంగల్ రైల్వేస్టేషన్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నదన్నారు. కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, అడిషనల్ ఆర్ఎం రాజ్‌కుమార్, వివిధ విభాగాల రైల్వే అధికారులు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌యూబీని సద్వినియోగం చేసుకోండి

కాజీపేట : డీజిల్ లోకోషెడ్ సమీపంలోని ఆర్‌యూబీని కార్మికులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రైల్వే సీనియర్ డీఎంఈ స్వరాజ్ కుమార్ కోరారు. అమృత్ పథకంలో భాగంగా కాజీపేట డీజిల్ లోకోషెడ్ సమీపంలో నిర్మించిన ఆర్‌యూబీని ప్రారంభించారు. అనంతరం డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్‌రావు, జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ పాల్గొన్నారు.

గ్రీవెన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

ఖిలా వరంగల్, ఫిబ్రవరి 26 : గ్రీవెన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 60 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 28, జీడబ్ల్యూఎంసీవి 4, డీపీవో, ఆర్డీవో, వ్యవసాయశాఖ, ఐటీడీఏ తదితర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే వారి సమస్యలపై నిర్లక్ష్యం వహించవద్దన్నారు. డీపీవో కల్పన, డీఈవో వాసంతి, ఏవో శ్రీకాంత్ పాల్గొన్నారు. కాగా, కలెక్టరేట్‌లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ ప్రావీణ్య ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్, డీఆర్డీవో పీడీ కౌసల్యాదేవి, జడ్పీసీఈవో రాంరెడ్డి పాల్గొన్నారు.

ఈవీఎంల తనిఖీ

కాశీబుగ్గ : వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని గోదాంలో భద్రపరిచిన ఈవీఎంలను ఈసీఐఎల్ నుంచి అదనంగా ఇటీవల వచ్చిన 50 ఈవీఎంలను కలెక్టర్ ప్రావీణ్య వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సోమవారం తనిఖీ చేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ, డీటీ రంజిత్, ఈసీఐఎల్ ఇంజినీర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

హనుమకొండ కలెక్టరేట్‌లో..

హనుమకొండ : గ్రీవెన్స్ దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వివిధ సమస్యలపై 91 వినతులు వచ్చినట్లు తెలిపారు. అనంతరం ఆర్‌బీఐ ఆధ్వర్యంలో మార్చి 2వ తేదీ వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత-అవగాహన వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలే, సీపీవో సత్యనారాయణరెడ్డి, ఉమారాణి, రామ్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా, ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు పెట్టాలని కోరుతూ కలెక్టర్‌కు స్పీరోస్ నెట్‌వర్క్ తెలంగాణ రాష్ట్ర నాయకుడు మారపల్లి మనోజ్ వినతి పత్రం అందజేశారు.

మౌలిక వసతులు కల్పించాలి

వరంగల్, ఫిబ్రవరి 26 : కాలనీల్లో కనీస వసతులు కల్పించాలని బల్దియా గ్రీవెన్స్‌లో బాధితులు అధికారులకు విన్నవించారు. సోమవారం బల్దియా గ్రీవెన్స్‌లో వివిధ విభాగాల అధికారులు బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. 42వ డివిజన్ తెలంగాణ కాలనీలో మురుగు, వర్షం నీరు వెళ్లడానికి డ్రైనేజీలు నిర్మించాలని కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు విన్నవించారు. ఎల్‌బీనగర్ రాయల్ ఫంక్షన్ హాల్ ఎదురుగా రోడ్డు ఆక్రమించి ర్యాంప్ నిరిస్తున్నారని కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. 3వ డివిజన్ పైడిపల్లిలో జనావాసాల మధ్య ఉన్న పందుల దొడ్డిని తొలగించాలని గ్రామస్తులు కోరారు. 46వ డివిజన్ మడికొండలో 30 ఫీట్ల రోడ్డును ఆక్రమించి నిర్మిస్తున్న ప్రహరీని అడ్డుకోవాలని స్థానికులు ఫిర్యాదు చేశారు. గ్రీవెన్స్‌లో మొత్తం 63 వినతులు వచ్చాయి. ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, కార్యదర్శి విజయలక్ష్మి, హెచ్‌వో రమేశ్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, డీసీపీ ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

నల్లబెల్లి, ఫిబ్రవరి 26 : జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని బిల్యా నాయక్‌తండాకు చెందిన మాలోత్ శివరాం (58) కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నెల 25న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కూతురు బానోత్ ప్రేమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నైనాల నగేశ్ తెలిపారు.

ఆర్మీ జవాన్..

శ్రీనివాస్(ఫైల్)

గీసుగొండ, ఫిబ్రవరి 26 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆర్మీ జవాన్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ బాబులాల్ తెలిపారు. భద్రాది కొత్తగూడెం జిల్లా మణుగూర్ మండలం బాపనికుంటకు చెందిన చల్లా శ్రీనివాస్(32) ఆదివారం తన భార్య భవానీతో కలిసి వరంగల్ జిల్లా సంగెం మండలం చింతలపల్లి గ్రామంలో ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి బైక్‌పై వెళ్తున్న క్రమంలో మండలంలోని ఊకల్‌లో మలుపు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కనున్న ఫెన్సింగ్ స్తంభానికి ఢీకొట్టింది. దీంతో శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెనుక కూర్చున్న భవాని తలకు గాయమైంది. గమనించిన స్థానికులు వారిని ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు కృష్ణ సోమవారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అనారోగ్యంతో కొత్తూరు తొలి సర్పంచ్..

యాకూబ్(ఫైల్)

ఖానాపురం, ఫిబ్రవరి 26 : మండలంలోని కొత్తూరు గ్రామ తొలి సర్పంచ్ బోడ యాకూబ్(55) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. 1995లో కొత్తూరు జీపీగా ఏర్పాటైన తొలిసారి సర్పంచ్‌గా ఎన్నికై ఐదేళ్లు కొనసాగారు. గ్రామాభివృద్ధికి యాకూబ్ కృషి చేశారు. ఆయన మృతిపై ఎంపీపీ వీ ప్రకాశ్‌రావు, జడ్పీటీసీ బత్తిని స్వప్న, శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

విద్యుదాఘాతంతో మహిళ..

నీజి(ఫైల్)

సంగెం, ఫిబ్రవరి 26 : గిరిజన మహిళ విద్యుదాఘాతంతో మృతిచెందిన ఘటన మండలంలో సోమవారం జరిగింది. పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బిక్కోజీనాయక్‌తండా శివారులోని తూర్పు తండాకు చెందిన బానోత్ నీజి(55) కుటుంబ సభ్యులతో సాయంత్రం వేములవాడ రాజన్న దర్శనం కోసం పోదామని ఉదయం బట్టలు ఉతుక్కునేందుకు ఇంటి పక్కనే ఉన్న వ్యవసాయ బావి వద్దకు వెళ్లింది. చద్దర్లు ఉతుకుతుండగా వైరు తెగి ఆమె మీద పడి విద్యుదాఘాతానికి గురైంది. వెంటనే ఆమెను చికిత్స కోసం దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. కుమారుడు బానోత్ భద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భరత్ తెలిపారు.

పాముకాటుతో వృద్ధురాలి మృతి

సరోజన(ఫైల్)

శాయంపేట, ఫిబ్రవరి 26 : పాముకాటుతో దుంపల సరోజన(79) మృతి చెందిన ఘటన శాయంపేటలో సోమవారం జరిగింది. ఎస్సై దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. శాయంపేటకు చెందిన సరోజన ఉదయం ఇంట్లో వంట చేసుకుంటున్నది. వంట గదిలోని సెల్ఫ్‌లో నుంచి సామగ్రి తీస్తుండగా అక్కడ ఉన్న పాము సరోజన కుడిచేతిపై కాటు వేసింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కుమారుడు సమ్మిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, ఫిబ్రవరి 26 : పార్టీ బలోపేతానికి బీఆర్ఎస్ కౌన్సిలర్లు పాటుపడాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. సోమవారం నర్సంపేటలో తొమ్మిది మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పదేళ్లు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ తామంతా బీఆర్ఎస్‌లోనే కొనసాగుతామన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డితోనే ఉంటామన్నారు. పార్టీ అభివృద్ధికి పాటుపడుతామన్నారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ పట్టణ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మప్రసాద్, గంప సునీతా రఘునాథ్, రుద్ర మల్లీశ్వరీ ఓంప్రకాశ్, వేల్పుగొండ పద్మరాజు, దేవోజు తిరుమలా సదానందం, గందె రజితా చంద్రమౌళి, బానాల ఇందిరా రాంబాబు, రామసహాయం శ్రీదేవీ సుధాకర్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

అంబేద్కర్ జంక్షన్ వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

హనుమకొండ, ఫిబ్రవరి 26 : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మూడు చట్టాలను ఉపసంహరించుకోవాలన్నారు. వ్యవసాయ, సహకార రంగాలను కార్పొరేట్ శక్తులకే అప్పగించేందుకు నిర్ణయించిందని ధ్వజమెత్తారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులను తగ్గించి ఈజీఎస్‌ను సైతం నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేశ్ పాల్గొన్నారు. అలాగే, కేంద్రం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ హనుమకొండలోని కాళోజీ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు చుక్కయ్య, హంసారెడ్డి, చక్రపాణి, రాములు మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెట్టే రైతులపై అమానుష దాడులు చేయడం సరికాదన్నారు. మోదీ మూడోసారి అధికారంలోకి వస్తే దేశంలో రైతులకు హక్కులు ఉండవన్నారు. కార్యక్రమంలో వీరన్ననాయక్, గొడుగు వెంకట్, కాడబోయిన లింగయ్య, దొగ్గిల తిరుపతి, భానునాయక్ పాల్గొన్నారు.

ఇప్పల్‌తండాలో చోరీ

నర్సంపేట రూరల్, ఫిబ్రవరి 26 : మండలంలోని ఇప్పల్‌తండాలో ఓ ఇంట్లో చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన అంగోత్ ఈరు అతడి కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 23న హైదరాబాద్‌లోని బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్లారు. తిరిగి ఆదివారం ఇప్పల్‌తండాకు చేరుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపులు పగలగొట్టి ఇంట్లోకి చొరబడినట్లు గమనించారు. చూస్తే దొంగలు ఇంట్లోని రూ.2.75 లక్షల నగదు, 4 తులాల బంగారు ఆభరణాలు, 40 తులాల వెండిని అపహరించుకపోయారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సెల్‌ఫోన్ అందజేత

గీసుగొండ, ఫిబ్రవరి 26 : మండలంలోని పోతురాజుపల్లి గ్రామానికి చెందిన ఊగ రాణి రెండు నెలల క్రితం గీసుగొండలో తన స్మార్ట్ ఫోన్ పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను కనుగొని బాధితురాలు రాణికి సోమవారం అప్పగించినట్లు సీఐ బాబులాల్ తెలిపారు.

అదాలత్‌లో ఆక్యుప్రెషర్ థెరపీ

వరంగల్ లీగల్, ఫిబ్రవరి 26 : హనుమకొండ జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ హాల్‌లో సోమవారం లయన్స్ క్లబ్, బార్ అసోసియేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఆక్యుప్రెషర్ థెరపీ క్యాంపును జిల్లా ప్రధాన న్యాయమూర్తి కృష్ణమూర్తి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాధాదేవి, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్సా జనార్దన్ హాజరయ్యారు. జిల్లా న్యాయసేవ సంస్థ కార్యదర్శులు సాయి కుమార్, ఉపేందర్, లయన్స్ క్లబ్ అదాలత్ జోన్ చైర్మన్ వినోద్ కుమార్, బార్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు దయాన్ శ్రీనివాస్, నల్ల మహాత్మా, జువైనల్ బోర్డు సభ్యుడు సుభాష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నర్సంపేట, ఫిబ్రవరి 26 : నర్సంపేటలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ శ్రీధర్ తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతు కోసం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదన్నారు. మండల కేంద్రంలోని పాకాల రోడ్డు, ఖానాపురం రోడ్డు, సర్వాపురం ఏరియా విద్యుత్ యోగదారులు సహకరించాలని కోరారు.

అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

దామెర, ఫిబ్రవరి 26 : చిన్న చిన్న గొడవలను రాజకీయ పార్టీలకు అంటగట్టేలా వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్‌లో అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని